


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 25 జూన్ 2025

పేజీలు - 10


## విద్యుత్ లైన్ తగిలి...
# వ్యక్తి మృతి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్ తీగలు తగిలి నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామానికి చెందిన ముల్లా ఖజా(45) అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు రాజుపాళెం ఎస్ఐ కె. వెంకటరమణ తెలిపారు మండల పరిధిలోని గాదెగూడూరు గ్రామంలో ఇంటి నిర్మాణానికి సంబంధించి సిమెంటు పూతలు వేసేందుకు ముల్లా ఖజా ఇక్కడికి రావడం జరిగింది అన్నారు గోడలకు సిమెంటు పూతలు వేసేందుకు సార్వ కట్టుకునేదానికి గోడకు రంధ్రం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు వీధిలో పైన వెళ్తున్న విద్యుత్ తీగలు గాలికి ప్రమాదవశాత్తు అతని చేయికి తగలడంతో విద్యుత్ షాక్ తో మృతి చెందాడు అన్నారు ఈ సంఘటనపై మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## జగన్మోహన్ రెడ్డిలో కనిపించని
# మానవత్వ విలువలు

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



8లో

## కలమల్ల గ్రామంలో...
# నీటి కష్టాలు



7లో



# ఘాట్‌కు మోక్షం..!

- రూ.920 కోట్లు విడుదల చేసిన కేంద్రం
- 8 కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్వకం
- ఇప్పటికే మొదటి దశ సర్వేపూర్తి
- అలైన్‌మెంట్.. డీపీఆర్‌పై దృష్టిపెట్టిన అధికారులు
- ముద్దనూరు-కడప రహదారి విస్తరణకు కేంద్రం అనుమతులు
- రూ.1,182 కోట్ల విడుదల చేసిన కేంద్ర సర్కార్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ పనులు ఆశించిన మేర ముందుకు సాగడం లేదు. జిల్లా అధికారులు శక్తిమించి పని చేస్తున్నా అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌హెచ్‌ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రానికి సంబంధించి రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 8 జాతీయ రహదారులతో పాటు మరో 14 ఎన్‌హెచ్‌లను పూర్తిచేయాలని .మిగతా 2పేజీలో

ఎంతో కీలకమైన కడప- అన్నమయ్య జిల్లాల మధ్య (బెంగళూరు రహదారి) ఉన్న గువ్వలచెరువు ఘాట్ లో రూ.920 కోట్లతో 8 కిలోమీటర్ల టన్నెల్ తవ్వకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఆమేరకు నిధులు కూడా విడుదల చేసింది. ఇప్పటికే మొదటి దశ సర్వే పూర్తి చేసి అటవీ శాఖ అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. అయితే జాతీయ రహదారుల విస్తరణ పనులు వేగంగా ముందుకు సాగడం లేదు. అటవీశాఖ అనుమతుల్లో జరుగుతున్న జాప్యం విస్తరణకు ప్రధాన అడ్డంకిగా మారింది. అలైన్‌మెంట్ ఇంకా ఖరారు కాలేదు. డీపీఆర్ సిద్ధం కాలేదు. ప్రస్తుతం పూర్తిస్థాయి సర్వే జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ సర్వే పూర్తయ్యేందుకు మరో మూడు నెలలు గడువు పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తరువాతే జిల్లా అధికారులు కేంద్రానికి పూర్తిస్థాయిలో డీపీఆర్ పంపనున్నారు. అదే విధంగా కడప జిల్లాలోని కడప-అనంతపురం (ఎన్‌హెచ్-716) ప్రధాన మార్గం అభివృద్ధికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ మార్గంలోని ముద్దనూరు నుంచి కడప వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులకు రవాణా, కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ రూ.1,182 కోట్లు నిధులు కేటాయించారు. కాగా, జిల్లాలోని కీలక రహదారుల అభివృద్ధి అంతా అటవీ అనుమతుల చుట్టూనే ముడిపడి వుంది. దీనిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సైతం ఇప్పటికే ప్రభుత్వానికి పలు నివేదికలు పంపారు. అటవీ అనుమతులకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పెద్దలు స్పందించాల్సిన అవసరం ఉంది. లేకుంటే కేంద్ర ప్రాజెక్టులు జిల్లాకు మంజూరైనా పెద్దగా ప్రభావం కనిపించడం లేదు.

## పురుగుల మందు తాగి ...
# వ్యక్తి మృతి



2లో

## కడప కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి..
# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకున్న కలెక్టర్



2లో

## కడప కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి.. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ వారు అందించిన సర్టిఫికెట్ సోమవారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్‌తో కలిసి అందుకున్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు వైఎస్ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా యోగా ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. జూన్ 01 జిల్లా కేంద్రం లో వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం నందు "ఫ్యామిలీ యోగ థీమ్" తో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహణకు గాను వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించారు.

## మహా గురుకులం పనులను పరిశీలించిన ఆర్డీఓ చంద్రమోహన్

### 55 లక్షలతో సి.సి. రోడ్డు,6 లక్షలతో చెట్లు నాటడం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లె లో నిర్మించిన డా..బిఆర్ అంబేద్కర్ మహాగురుకులంలో (బాలుర) జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను మంగళవారం బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ పరిశీలించారు. మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో 2025 -2026 విద్యా సంవత్సరానికి మహా గురుకులం పేద విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. దానిలో భాగంగానే ప్రధాన రహదారి నుండి మహా గురుకులం వరకు ఉపాధి హామి పథకం ద్వారా నిధులు కేటాయించి 55 లక్షల తో సిమెంట్ రోడ్డు, 6 లక్షల రూపాయలుతో చెట్లు నాటే కార్యక్రమం చేస్తున్నారు. అలాగే విద్యుత్ సదుపాయం, గురుకులానికి క్రీడా ప్రాంగణం మొదలగు పనులను ఆర్డీఓ చంద్రమోహన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, మండల అభివృద్ధి, ఉపాధి అధికారులు, విద్యుత్ అధికారులు మరియు అని శాఖల అధికారులు లతో పాటు, బ్రహ్మంగారి మఠం మండల టిడిపి అద్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, టిడిపి మేకల సుధాకర్, నాగయ్య, సురేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సర్వేలు పక్కాగా చేపట్టాలి

### డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సర్వేలు క్షేత్ర స్థాయిలో పక్కాగా చేపట్టాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్. వినయ్ కుమార్ రెడ్డి,డాక్టర్ రాజశేఖర్ సూచించారు. మంగళవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్‌ఓలు,రెగ్యులర్ ఏఎన్ఎం, సచివాలయ ఏఎన్ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది వారికి కేటాయించిన ఎన్ సి డి-సిడి.సిఎస్ఎస్ఎం హెచ్ఎంఐఎస్,ఐహెచ్ఐపి, డబ్ల్యూయూఐఎన్ యాప్ లందు సర్వేలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి,హెల్త్ సూపర్వైజర్ రెబక శేఖర్,సుబ్బరామయ్య పీహెచ్సి సిబ్బంది,సిహెచ్‌ఓలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఘాట్‌కు మోక్షం!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.4,744 కోట్లతో అభివృద్ధి చేయనుంది. అందులో కడప - చిత్తూరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కీలకమైన కడప- రాయచోటి మధ్య తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న గువ్వలచెరువు ఘాట్ లో ఆరు కిలోమీటర్ల మేర సొరం(టన్నెల్) మార్గం తవ్వాలని నిర్ణయించింది. గత ఆరు నెలల క్రితం టన్నెల్ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. రాయచోటి-కడప మార్గంలో 211/500 కి.మీ నుంచి 217/200 కి.మీ సెక్షన్లలో నాలుగు వరుసల రహదారితో కూడిన 8 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం ఈ ఏడాది వార్షిక బడ్జెట్ ప్రణాళికలో చేర్చినట్లు కేంద్రం స్పష్టం చేసింది. దీనికోసం రూ.920 కోట్లు ఖర్చు చేయనన్నట్లు తెలుస్తోంది. ఆమేరకు 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో చేర్చి నిధులు మంజూరు చేసింది. నాలుగు రోజుల క్రితం దీనికి సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా, దీనిపై మొదటి దశ సర్వే పూర్తయింది. టన్నెల్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు అవసరం ఉన్నందున, ఆ శాఖ నుంచి అలైన్మెంట్ అనుమతులు వచ్చిన వెంటనే టన్నెల్ తో పాటు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు. రెండు నెలల్లో అటవీ అనుమతుల వ్యవహారాన్ని పూర్తి చేసి టెండర్లను పిలవాలని ఎన్‌హెచ్ అధికారులు భావిస్తున్నారు. ఈ సొరంగ మార్గం తవ్వకం వలన ఏపీ- కర్ణాటక రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. అయితే ప్రతిపాదనలు పంపి నెలలు గడుస్తున్నా అటవీశాఖ నుంచి అనుమతులు రాలేదు. అలైన్‌మెంట్ అనుమతులు వచ్చిన తరువాతే పూర్తిస్థాయి డీపీఆర్ సిద్ధమవుతుంది. కానీ అనుమతుల జాప్యం కారణంగా డీపీఆర్ సిద్ధం చేసేందుకు మరో మూడునెలలకు పైగా కాలం పట్టే అవకాశం ఉంది. డీపీఆర్ సిద్ధమైతే రూ.920 కోట్ల అంచనా మొత్తం రూ.1200 కోట్లకుపైగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతానికి మాత్రం కేంద్రం రూ.920 కోట్ల నిధులను మంజూరు చేసింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సైతం అటవీశాఖ అనుమతుల కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. జిల్లా అటవీశాఖ అధికారులు కూడా అనుమతుల కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా కడప జిల్లాకు సంబంధించి రూ.3500 కోట్లతో మూడు రహదారులను విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో రూ.1.080 కోట్ల కు సంబంధించి టెండర్లు పిలవగా.. మరో రూ.1,321 కోట్లకు టెండర్లు పరిశీలన దశలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని పలు జాతీయ రహదారుల పనుల విస్తరణకు కేంద్రం ఆమోదించింది. అయితే ఖారత్ మాల పరియోజన కింద దేశవ్యాప్తంగా రూ.2 లక్షల కోట్లతో జాతీయ రహదారుల విస్తరణ పనులు చేపట్టారు. ఎన్‌హెచ్ బడ్జెట్ కు మించి పనులు రాష్ట్రానికి మంజూరవడంతో రెండేళ్ల కాలంగా వీటిని తాత్కాలికంగా కేంద్రం నిలిపివేసింది. ఇలా ఆగిపోయిన పనుల్లో మన రాష్ట్రంలోని రూ.8,243 కోట్ల విలువైన 8 ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కడప జిల్లాకు సంబంధించి రెండు రహదారులు ఉన్నాయి. సీఎం చంద్రబాబు నాయుడు తన ఢిల్లీ పర్యటనలో జాతీయ రహదారుల విస్తరణ ఆవశ్యకతను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టి కి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో త్వరలో ఈ పనులు పట్టాలెక్కేందుకు అవకాశం ఏర్పడింది.

**కడప - అనంత ఎన్‌హెచ్-716కు రూ.1,182 కోట్లు..**

కడప జిల్లాలోని కడప-అనంతపురం (ఎన్‌హెచ్-716) ప్రధాన మార్గం అభివృద్ధికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ మార్గంలోని ముద్దనూరు నుంచి కడప వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులకు రవాణా, కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ రూ.1,182 కోట్లు నిధులు కేటాయించారు. ఈ మార్గంలో 48 కిలో మీటర్ల మేర రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తైతే కడప-అనంతపురం, గుంతకల్లు మార్గంలో వాహనాల రాకపోకలు సాగించేందుకు వాహనదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ పనులకు సంబంధించి ఎటువంటి అటవీ అనుమతులు లేకపోవడం, కేంద్రం నిధులు మంజూరు చేయడంతో త్వరలోనే పనులకు టెండర్లు పిలుస్తామని నేషనల్ హైవేస్ అధికారులు చెబుతున్నారు.

## విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజి విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ.హెచ్.టి.యు) సి.ఐ జి.ఈదురు బాషా విద్యార్థినులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు.అవగాహన కార్యక్రమంలో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 112, రహదారి భద్రత, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎ.హెచ్.టి.యు సి.ఐ ఈదురు బాషా తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కలసపాడు మేజర్ న్యూస్ :**

కలసపాడు మండలం బ్రాహ్మణ పల్లె గ్రామానికి చెందిన రాజకొండువెంకటరమణ, వయసు 55, తండ్రి సుబ్బయ్య, మంగళవారం ఉదయం 11 గంటలకు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు వివరాల్లోకి వెళితే బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన రాచకొండ వెంకటరమణ వ్యవసాయం చేసుకుంటూ సుమారు 20 లక్షల పైగా అప్పులు చేసి బాకీ వారి ఇంటి వద్దకు వస్తుంటే తట్టుకోలేక మంగళవారం ఉదయం పొలం దగ్గర పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు పక్కన గొర్ల కాపరి చూసి వారి కుమారుడికి సమాచారం ఇవ్వగా వెంటనే అతను పోరుమామిళ్ల గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందాడు మృతునికి ఒక కుమారుడు ఒక కుమార్తె గలదు కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతి సమాచారం తెలుసుకొని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు

## పెళ్లి పేరుతో మోసం చేసిన నలుగురి అరెస్టు..!

### ఎస్ఐ వినోద్ కుమార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** పెళ్లి పేరుతో మోసం చేసిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మురళినగర్ గ్రామానికి చెందిన చంద్రఓబులరెడ్డికి పెళ్లి సంబంధం నిమిత్తం చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామానికి చెందిన మ్యారేజ్ ఆర్గనైజర్ కేశవరెడ్డి, గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన షబీనా, విజయవాడకు చెందిన లక్ష్మీ, శాలిని, నందిగామకు చెందిన జానీ భాషాలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జ్యోతి రెడ్డి అనే నవ వధువుతో వివాహ నిశ్చయం చేసి, వరుడు తరఫున రెండు లక్షల రూపాయలు ప్యాకేజీగా నిర్ణయించి, గుంటూరులోని పెద్దకాకాని గుడిలో వివాహం నిర్వహించారు.వివాహం అయిన వారంపాటు తర్వాత, నవ వధువు జ్యోతి రెడ్డి వరుడు ఇంటి నుండి కొంత బంగారు ఆభరణాలు తీసుకొని అర్ధరాత్రి సమయంలో లారీ ఎక్కి పారిపోయిందని వరుడు చంద్రఓబులరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దువ్వూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మోసపూరితంగా మోసం చేసిన నలుగురు వ్యక్తులను జానీ భాష, లక్ష్మీ దేవి, కేశవరెడ్డి, శాలిని లను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్.ఐ. వినోద్ కుమార్ తెలిపారు. కాగా నవ వధువు జ్యోతి రెడ్డి మరికొంతమంది మ్యారేజ్ ఆర్గనైజర్లు ఇంకా అరెస్టు కావలసి ఉందని తెలిపారు.

# రక్తదానంతోనే ప్రాణదానం ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ శ్యామల రావు

**తల్లి జన్మఇస్తుంది - రక్తదాత పునఃర్జన్మ ఇస్తారు**

**రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** తల్లి జన్మ ఇస్తే రక్తదాత పునఃర్జన్మ ఇస్తారని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ పేర్కొన్నారు. పులివెందుల ప్రాంతం లోని స్టేట్ బ్యాంక్ ల మేనేజర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్టేట్ బ్యాంక్ (మెయిన్) చీఫ్ మేనేజర్ శ్యామల రావు, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్, డాక్టర్ రాజేశ్వరి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు దాదాపు 30 మంది రక్తదానం చేసిన ఆయా బ్యాంక్ మేనేజర్‌లు, సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు రక్తదానం చేయడం అలవరచుకోవాలని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం తోనే ప్రాణదానం చేసిన వారవుతారని, తల్లి జన్మ ఇస్తే రక్తదాత పునఃర్జన్మ ఇస్తారని అలాంటి రక్తదానం, దానాలన్నిటిలోను రక్తదానం ఎంతో గొప్పది, అతి సులువైన సేవా కార్యక్రమం అని, కావున ప్రతి ఒక్కరు రక్తదానాన్ని ఒక సామాజిక బాధ్యతగా గుర్తుంచుకుని 18 సంవత్సరాలు నిండి, 60 సంవత్సరాల వయసు వరకు ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు సంవత్సరం లో కనీసం 3 సార్లు అయిన రక్తదానం చేయడం ద్వారా గుండె జబ్బులు, రక్తపోటు లాంటి వాటి నుండి సురక్షితమైన ఆరోగ్యవంతులు అవుతారన్నారు. ఈ కార్యక్రమం లో పులివెందుల టౌన్ శాఖ మైసూరా రెడ్డి, జె ఎన్ టి యు ఎస్ బి ఐ శాఖ నుండి పవన్ కుమార్ రెడ్డి, కోమన్నూతల ఎస్‌బిఐ శాఖ నుండి ఓబులేసు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 65 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకు రేషన్


**తాహసిల్దార్ శోభన్ బాబు**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని 65 ఏళ్లు వయసు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ జరుగుతుందని ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు తెలియజేశారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మండల పరిధిలో ఉన్న రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధి విధానాల మేరకు 65 సంవత్సరాలు వయసు దాటిన వృద్ధులు రేషన్ కార్డు కలిగి ఉంటే వారికి ఇంటి వద్దకే డీలర్లు వచ్చి రేషన్ అందిస్తారన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రేషన్ పంపిణీ కేవలము 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు మాత్రమే పంపిన జరుగుతుందన్నారు. మిగతా కార్డుదారులకు ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి చౌక దుకాణం వద్ద డీలర్లు రేషన్ పంపిణీ చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలము 65 సంవత్సరాల వయసు దాటిన వృద్ధులకే ఈ అవకాశం ఇచ్చిందన్నారు. కావున 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు ఈ నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇంటి వద్దనే ఉండి రేషన్ తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి డీలర్ వారి వద్ద ఉన్న రేషన్ కార్డులలో 65 సంవత్సరాలు దాటిన వయసు వృద్ధుల రేషన్ కార్డు డేటా ఉందన్నారు. ఆ మేరకు వారు రేషన్ అందజేస్తారన్నారు. డీలర్లు కచ్చితంగా పాటించి పాటించాలని ఆయన ఆదేశించారు. ఎక్కడైనా ఎవరి నుంచి ఫిర్యాదులు రాకుండా రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని ఆయన కోరారు .

# జి.ఓ.ఎం.ఎస్.నేం 6ను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హర్షం వ్యక్తం చేసిన సచివాలయ సిబ్బంది**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఈ జి.ఓ.లో సొంత మండలంలో పని చేయకూడదు అనే నిభందనను తొలగించడం జరిగింది. తదనుగుణంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి సచివాలయ సిబ్బందికి సొంత మున్సిపాలిటీలోని ఒక సచివాలయం నుండి మరొక సచివాలయంకు బదిలీ అవుటకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 6ను విడుదల చేసింది. ఈ విషయంలో తాను స్థానికంగా అందుబాటులో లేకున్నా సచివాలయ సిబ్బంది ఇచ్చిన వినతి పత్రంలోని అంశాలను తన సతీమణి భూమిరెడ్డి ఉమాదేవితో తెలుసుకొని గ్రామ వార్డు సచివాలయ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామితో మాట్లాడి సచివాలయ సిబ్బందికి ఎదురయ్యే సమస్యలు గురించి వారికి వివరించి జి.ఓ.సవరణలో తన వంతు కృషి చేసినందులకు గాను సచివాలయం సిబ్బంది ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వయంగా చరవాణిలో గ్రామ వార్డు సచివాలయ శాఖ మంత్రికి సచివాలయం సిబ్బందితో పాటు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సచివాలయం సిబ్బంది ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నోషనల్ ఇంక్రిమెంట్‌లు, పదోన్నతులు గురించి మంత్రితో చర్చిండం జరిగింది.

# దాతల సహకారముతో విద్య సామాగ్రి పంపిణీ

**మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

**స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ**




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థులు చదువుకునేందుకు దాతల సహకారముతో విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని, స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు మంగళవారం మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని తూర్పు గండ్లూరు ఎస్.టి. కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పలకలు, నోట్ బుక్స్, పెన్సిల్స్, బలపాలు కలర్ పెన్సిల్ మొదలగు విద్యా సామాగ్రిని అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కమలాపురం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కె.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో ఇంకా పేద విద్యార్థులు ఉన్నారని వారి తల్లిదండ్రులు పనులు చేసి పిల్లలను చదివిస్తుంటారని అలాంటివారు తమ పిల్లలకు ఎంతో ఖర్చుపెట్టి విద్యాసామాగ్రి కొనియాల్సి వస్తుందన్నారు అలాంటి వారికి సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ఇక్కడ ఈ పిల్లల మధ్య గడపడం చాలా సంతోషకరమని కొనియాడారు.. అలాగే ఎస్బిఐ బ్యాంకు తరపున నుంచి కూడా పేద పిల్లలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. మొదటగా మీ తల్లిదండ్రులను గురువులను పెద్దలను గౌరవిచాలని మీరు మంచిగా చదివి మంచి స్థానంలో నిలబడి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు.. దాతల ఆర్థిక సహకారముతో ఈ కార్యక్రమం నిర్వహించామని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్, అంకిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం వారిని అభ్యర్థిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వసుంధర, సాజీదా బేగమ్, ట్రస్ట్ సభ్యులు ఉమేష్ ,శీలం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# డిఎస్సీలో పోస్టుల సంఖ్యను పెంచాలి

**ఖాళీలతో విద్యాబోధన ఎలా సాగాలి..**

**ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలతో విద్యాబోధన సజావుగా సాగడం లేదని, డిఎస్సీలో పోస్టుల సంఖ్యను పెంచి అన్ని ఖాళీలను భర్తీ చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రమణారెడ్డి మాట్లాడుతూ, 117 జి.వో రద్దు సవరణ పేరుతో ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల పునర్విభజన ప్రక్రియ కారణంగా చాలా పాఠశాలల్లో టీచర్ పోస్టుల సంఖ్య పెరిగి, తగినంత మంది టీచర్లు లేక ఖాళీలు ఉండటంతో విద్యాబోధన కుంటుపడే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి కడప జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎంటీఎస్ టీచర్లకు కేటాయించగా మిగిలిన 700 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. డిఎస్సీ ద్వారా 250 పోస్టులు భర్తీ చేయబోతున్నప్పటికీ ఇంకా 450 ఖాళీలు మిగిలిపోతాయన్నారు. కావున ప్రస్తుత డిఎస్సీలో ఈ పోస్టులను కూడా చేర్చి భర్తీ చేయాలన్నారు. డిఎస్సీ నియామకాలు జరిగేలోపు అర్హత కలిగిన అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లను నియమించి, బోధనాప్రక్రియ సజావుగా సాగేటట్లు చూడాలన్నారు.

# ద్విచక్ర వాహనాలు తనిఖీ

**అర్బన్ ఎస్ఐ నారాయణ**




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ప్రధాన రహదారిలో పూలంగల సర్కిల్ వద్ద ఎస్సై నారాయణ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పలు వాహనదారులను వాహనాలకు సంబంధించి రికార్డులు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన రికార్డులు తన వద్ద ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి సహకరించాలని సూచిస్తూ వాహనాల రికార్డు లేని వారికి చలానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**జెసికి వినతి పత్రం అందజేసిన సచివాలయ సిబ్బంది**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జి.ఓ నెం.5ను సవరించి వార్డ్ ఉద్యోగుల మాదిరి గ్రామ సచివాలయ ఉద్యోగులకు కూడా సొంత మండలంలో పని చేయకూడదు అనే నిబంధనను రద్దు చేయాలని, ఉద్యోగులు తమ స్వస్థలమైన మండలంలో లేదా ఎక్కడైనా పనిచేసుకునే వీలును కల్పించాలి క్యాడర్ వారిగా సీనియారిటీ జాబితా విడుదల చేసి మెరిట్ ప్రాతిపదికన బదిలీలు పారదర్శకంగా జరిగేలా చూడాలని, అంతర్- జిల్లా బదిలీలకు కోరుకొనే ఉద్యోగులకు అవకాశం ఇవ్వాలి, రేషనల్షైషన్ ప్రక్రియలో మిగులు ఉద్యోగుల భవిష్యత్‌పై స్పష్టత ఇవ్వాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల కెరీర్ అభివృద్ధికి దోహదపడేలా సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌తో ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరుతున్నా మని, రెండు సంవత్సరాల ప్రొబేషన్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని కోరుతున్నామని వెంటనే ప్రభుత్వ ఉన్నత అధికారుల ద్వారా జిల్లాలోని సచివాలయం ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రా మ వార్డ్ సచివాలయం ఉద్యోగుల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నిర్వాహక అధ్యక్షుడు సిద్ధేశ్వర రెడ్డి, వెల్ఫేర్‌అసోసియేషన్ సభ్యులు చిన్న, మస్థాన్, జ్యోతి, భారతి, హర్ష వర్ధన్ రెడ్డి, డేవిడ్, అమర్ మైసూరా రెడ్డి, నరసిం హారెడ్డి, రాజ శేఖర్, కమల్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘాలన్నీ ఏకం కావాలి

### ఆహ్వాన సంఘం గురజాడ ఆనందకుమార్



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని విశ్వకర్మ భవన్ నందు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చిత్రపటానికి పూర్వపు మఠాధిపతి శ్రీనివాసులు స్వామి కుమారులు వీరభద్ర స్వామి వారిచే పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేశారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఆహ్వాన సంఘం సభాధ్యక్షులు గురజాడ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ సంఘాలుగా ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘాలు ఒకటే సంఘంగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ఏకీకృత సంఘంగా రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటుపై ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఈ కమిటీలో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఒకటే సంఘంగా ఐకమత్యంగా పోరాడితే ప్రభుత్వం నుండి వచ్చే విశ్వబ్రాహ్మణ సంఘీయులకు చేకూరే లబ్ధిని మనము అందుకోవడానికి వీలుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు శ్రీనివాసచారి, జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ఆచారి, శతాధిక ప్రతిష్టాచార్యులు గోవిందస్వామి, బ్రహ్మంగారిమఠం విశ్వబ్రాహ్మణ సంఘం సంఘం అధ్యక్షుడు ప్రతాపచారి, జి శ్రీనివాసచారి,గోపవరం శ్రీను, జగదీష్, వేణుగోపాల చారి, రెడ్డయ్యాచారి విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, విశ్వబ్రాహ్మణ సంగీయులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా స్కూల్లో ఆకస్మిక తనిఖీ చేసిన స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి లోని కస్తూర్బా గాంధీ స్కూల్లో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి ఆకస్మికింగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన వంటశాలను పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం అమలులో పర్యవేక్షించారు విద్యార్థులతో కలిసి ముచ్చటించి వారి స్థితిగతుల గురించి తెలుసుకున్నారు వంటలు పరిశీలించి రుచి చూశారు ఇప్పుడు వచ్చిన బియ్యం సన్నబియ్యం అని మంచి రుచికరమైన వని తెలియజేశారు అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల స్థితిగతులపై ఆరా తీశారు పిల్లలు బాగానే ఉందని సమాధానం తెలియజేశారు పోటీ తత్వంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆయన వారిని కోరారు టిఫిన్ మెనూ త్వరలో మార్పులు ఉంటాయని తెలిపారు. పేద పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి విద్య కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు అనంతరం ఆఫీస్ రూమ్ రికార్డులను మరియు స్టోర్ రూమ్ లో పరిశీలించారు పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తపరిచారు, సిబ్బందిని అభినందించారు ప్రత్యేకంగాకస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓను అభినందించాడు.

## గురుకుల పాఠశాలలో త్వరగా సీట్ల భర్తీ చేయాలి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపాన ఉన్న బి ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతమ్మ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లను త్వరగా భర్తీ చేయడానికి నేడు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. చిన్నచౌక్‌లోనే ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 6వ, 7వ తరగతులకు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి 4 గంటల వరకు 8వ మరియు 9వ తరగతులకు పరీక్షలు జరుగనున్నాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని వారు కూడా బుధవారం ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి హాజరై తక్షణమే హాల్ టిక్కెట్లు తీసుకుని పరీక్షకు హాజరవవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అదే విధంగా, 5వ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న విద్యార్థుల కోసం జూన్ 26వ తేదీన కడప చిన్నచౌక్‌లో కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. అంతేకాదు, ఇంటర్ మొదటి సంవత్సరానికి పరీక్ష రాసి వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న అభ్యర్థులకు జూన్ 27వ తేదీన అదే ప్రదేశంలో కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగుపర్చుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రిన్సిపాల్ సత్యవతమ్మ తెలిపారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలలో జె డి ఏ చంద్ర నాయక్



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ మరియు పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ మరియు పశు వైద్య అధికారి సుబ్బా రాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జె.డిఏ మాట్లాడుతూ ప్రతి ఒక రైతు కూడా ప్రకృతి వ్యవసాయము వైపు మొగ్గు చూపి ఖర్చు తగ్గించి అన్నదాతలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశమని , వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరిస్తూ లింగాల మండలానికి ఒక వ్యవసాయ డ్రోన్ నీ పంపిణీ చేశామని దాని ద్వారా మందులు పిచికారీ చేసుకుంటే సమయము ఆదా అవుతుంది అలాగే చీడ పీడల నివారణ కూడా బాగా సమర్థ వంతంగా పని చేస్తుందని ఆయన తెలిపారు.జాతీయ ఆహార భద్రత పథకం కింద పప్పు దినుసులు కంది, మినుము, పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం మినికిట్స్ ఉచితంగా అందిస్తుందని అందులో భాగంగా వెలిదండ్ల గ్రామంలో సాగు చేసే రైతులకు జె డి ఏ, చంద్ర నాయక్ స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ తో కలిసి అందించారు. ఏ డి ఏ, ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సం, బోరాన్ వంటి వాటిని సబ్సిడీ తో అందిస్తామని కావలసిన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతుసేవ కేంద్రం సిబ్బంది హుస్సేన్,మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడిఏ పొలం పిలుస్తుంది కార్యక్రమం



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు వ్యవసాయ డివిజన్, యస్.మైదుకూరు మండలంలోని లింగాలదిన్నె మరియు గడ్డమాయ పల్లె పంచాయతీ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడిఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ వరిలో విత్తనాల ఎంపిక, నారు మడి యాజమాన్యం, వరి నాట్లు, నాట్ల మధ్యలో కాలి బాటల ప్రాముఖ్యత గురించి వివరించారు. వరిలో వేసే వివిధ రకాల ఎరువులు గురించి, వివిధ రకాల తెగుళ్ల మరియు పురుగు మందుల గురించి సవివరంగా తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది.లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని తెలిపారు.జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క రైతు సేవా కేంద్రంలో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవాల గురించి వివరించారు అలాగే. 80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడిఏ పి.కృష్ణమూర్తి, వ్యవసాయ సహాయ సంచాలకులు మైదుకూరు, మండల వ్యవసాయ అధికారి శ్రీ. ఈ.బాల గంగాధర్ రెడ్డి, సి. రామకృష్ణ , ఉద్యాన అధికారి మైదుకూరు, ఎం బాలకృష్ణ , కెవికె వనిపెంట అధిపతి, యస్.ఫిరోజ్ హుస్సేన్ కెవికే సైంటిస్ట్, యస్ . శిద్దారెడ్డి యంఐఎ హాజరు కావడం జరిగింది.

## సాఫీగా సాగిన మండల సర్వసభ్య సమావేశం




**చాపాడు మేజర్‌న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ లక్షుమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ఎంపీడీవో వీర కిషోర్, మండల రెవెన్యూ అధికారి రామాకుమారి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు.అనంతరం గతంలో పనిచేసిన, చేయవలసిన పనులు అభివృద్ధి పై చర్చించారు. ప్రతి గ్రామంలోనూ కరెంటు సమస్య ఉందని అలాగే పడిపోవడానికి సిద్ధంగా ఉన్న కరెంటు స్తంభాలను గమనించి వాటిని సరిదిద్దాలని సర్పంచులు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారిని దేవి పద్మలత మాట్లాడుతూ మండలంలో పచ్చిరొట్టె విత్తనాలు జిలగలు మినుములు అవసరం ఉన్నాయని వాటిని త్వరలోనే రైతులకు అందజేస్తామని తెలియజేశారు. మండల రెవెన్యూ అధికారి రమాకుమారి మాట్లాడుతూ మండలంలో రీ సర్వే జరిగిన ప్రాంతాలలో జాయింట్ ఎల్పీఎంల ద్వారా ఆన్లైన్ చేయాలంటే కొద్దిగా ఇబ్బందిగా ఉందని త్వరలోనే జాయింట్ ఎల్పీఎంలను సబ్-డివిజన్ చేసి ఆన్లైన్ చేసే విధంగా చూస్తామని తెలిపారు. అలాగే రెండు కోట్ల ఖాతాలు ఉన్న ఉన్నవారు ఈసీ తీసుకొని సర్వీస్ రికార్డ్ లో ఉన్న పేర్ల ప్రకారము పరిశీలన చేసి ఆర్డీవో, కలెక్టర్ ద్వారా రెండు కోట్ల ఖాతాను తొలగించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.. మండల విద్యాధికారి రవిశంకర్ మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో 3.4.5 తరగతులను అప్ గ్రేట్ చేసి రెసిడెన్షియల్ స్కూల్ లాగా తయారు చేయడం జరిగిందని ఇలా చేయటం వల్ల కొన్ని గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారన్నారు.. అప్ గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు ఏలాంటి నష్టం జరగదని మెరుగైన చదువు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కిలోమీటర్ దూరంలో ఉన్న గ్రామాల్లోని విద్యార్థులను ప్రభుత్వమే ఖర్చు పెట్టుకుని ఆటోల ద్వారా పాఠశాలలకు చేరే విధంగా చేస్తుందని ఎంఈవో రవిశంకర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క ఆందోళన పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## వాహన దారులకు హెల్మెంట్ తప్పనిసరి సీఐ శ్రీనివాసులు

**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు వైయస్సార్ సర్కిల్ నందు మంగళవారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు కలసపాడు ఎస్సై తిమోతి వాహన లు తనిఖీ నిర్వహిం చారు. ఈసందర్భంగా సి ఐ శ్రీనివాసులు , మాట్లాడుతూ వాహనదారులు జాగ్ర త్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనములకు సంబంధించిన పత్రాలు అడిగినప్పుడు చూపించాలి. త్రిబుల్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనం నడపడం లాంటి క్రియలు పాల్పడితే సహించేది లేదని ఆయన వాహన దారులను హెచ్చరించారు వాహనాలకు సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు ఈ సందర్భంగా పోలీసు వారి నిబంధనలను పాటించకుండా హెల్మె ట్ లేకపోయినా మైనర్ యువకులు వాహనాలు నడిపిన ప్రభుత్వ నిబంధనలను పాటించకపోయినా అతిక్రమించినట్లయితే వాహనాలను సీజ్ చేయడంజరుగు తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిమోతి . పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# బీమా చట్టాల సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాం !

## ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం తగదు !

## రిక్రూట్మెంట్, జీఎస్టీ తగ్గింపు, పాత పెన్షన్ విధానం డిమాండ్లను పరిష్కరించాలి

## జూలై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం !

## సిబ్బంది నిరసన ప్రదర్శనలో ఎల్ఐసి సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాల ను వ్యతిరేకిస్తూ జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్ట నున్నారని, దీనిని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎల్ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్ట నున్నదని, దీనిని ప్రతిఘటిస్తున్నామని అన్నారు. బీమా ప్రీమియంలపై ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆయన కోరారు. 3,4 తరగతుల సిబ్బంది కోసం రిక్రూట్మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. దేశంలో చాలా రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు సిద్ధపడుతున్నాయని, ఎల్ఐసి లో కూడా అందరికీ పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నేతలు వసుప్రద, వారిజాతమ్మ, కేసీఎస్ రాజు, అమీనా పర్వీన్, రత్న కిషోర్, శ్రీవాణి, శశికళ, కుమార్, రఘు, చిన్నయ్య, గౌస్, హనుమ తదితరులు పాల్గొన్నారు.

# జూలై మొదటి నుంచి జాతీయ గణాంక సర్వే

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్** జాతీయ గణాంక కార్యాలయం తన 80 వ విడత సర్వే లో భాగంగా దేశీయ పర్యాటక వ్యయం మరియు జాతీయ గృహస్థ ప్రయాణ సర్వేలు చేపడుతున్నారు. ఈ సర్వే జులై 2025 నుంచి జూన్ 2026 వరకు రాష్ట్రం లోని 13 జిల్లాలలో కడప, అన్న మయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపూర్, సత్యసాయి, కర్నూల్, నంద్యాల, గుంటూర్, బాపట్ల, పలనాడు, నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల లో కొనసాగుతుంది. ఆ శాఖా సహాయ సంచా లకులు గంపా శ్రీనివాస రావు ఈ సందర్భం గా మాట్లాడుతూ... దేశీయ పర్యాటక వ్యయం సర్వే ఉద్దేశం గృహస్తులు రోజువారి ప్రయాణాలు, వాటి పై ఖర్చు, రవాణా మార్గాలు, అందులో ((ప్రయాణ సమయం లో-రవాణా వసతులు, వసతి ఏర్పాట్లు, ఆహార వసతులు తదితర విషయాలలో ఉన్న ఇబ్బందులు తెలుసుకొని వాటిని మెరుగు పరచటానికి ప్రభుత్వం వారికి ప్రణాళిక మరియు టూరిజం సాటిలైట్ అకౌంటు తయారు చేయటానికి దోహదపడుతుందని తెలియజేశారు. దీన్ని టూరిజం అండ్ ట్రావెల్ ఇండెక్స్ తయారుచేయటానికి కూడా ఉపయోగిస్తారు. ఇక జాతీయ ప్రయాణ సర్వే మినిస్ట్రీ ఆఫ్ రైల్వే అవసరాలను బట్టి వ్యక్తిగత ప్రయాణాలు, వాటి పై ఖర్చు మరియు ప్రజా రవాణా విధానంలో ఉన్న లోటు పాట్లను గమ నించి ఆయా మార్గాలను సరళీకృతం చేయ డానికి, ప్రయాణం స్థితిగతులు కనుక్కోవ డానికి ఎన్హెచ్టిఎస్ సర్వే ఉపయోగపడు తుంది. దీనికిగానుపై 13 జిల్లాలకు చెందిన జాతీయ క్షేత్ర సిబ్బంది జూన్ 23- జూన్ 25 వారుకు సంధ్య సర్కిల్ వద్ద లైఫ్ స్టైల్ లోని ప్రాంగణం 3 వ అంతస్తు లో మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు జరగనున్నాయని ఆ కార్యాలయ సహాయక సంచాలకులు గంపా శ్రీనివాస రావు తెలిపారు. ఇందుకుగాను 13 జిల్లాల ప్రజలు గణాంక సిబ్బందికి సమా చారం ఇవ్వటంలోసహకరించి, ఈ సర్వేలను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నా మని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ సాం ఖ్యక కార్యాలయం, బెంగుళూరు, సంయుక్త సంచాలకులు నీతూ కెధామస్ హాజరువు తున్నారని అధికారులు తెలియజేస్తున్నారు.

# నిద్రపోతున్న మహిళ నుంచి బంగారం చోరీ

## ఎస్సీ కాలనీలో జరిగిన సంఘటన ... డాగ్ స్క్వాడ్‌తో పరిశీలన





**వల్లూరు మేజర్ న్యూస్** మండల పరిధిలోని వల్లూరు ఎస్సీ కాలనీలో మంగళవారం తెల్లవారుజాము సమయంలో ఇంటి ప్రాంగణంలో నిద్రపోతున్న మహిళ మెడలో నుంచి దుండగులు బంగారు చైను చోరీ చేశారు, ఎస్సీ కాలనీకి చెందిన భూసిపాటి శ్యామల మెడలోని మూడు తులాల బంగారు గొలుసును దుండగులు చాకచక్యంగా అపహరించారు, గుర్తుతెలియని దుండగులు ఇళ్ల వద్దకే వచ్చి చోరీలు చేయడం ఈ సంఘటన వల్లూరులో చర్చనియాంశంగా మారింది. కమలాపురం సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎస్.కె రోషన్, వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న సంఘటన స్థలాన్ని పరిశీలించారు, చోరీకి సంబంధించిన వివరాలను కాలనీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు, కడప నుంచి డాగ్ స్క్వాడ్ ను పిలిపించి చోరీ కేసును చేదించెనుకు పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేశారు, ఇలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు, ఆరుబయట నిద్రించు సమయంలో విలువైన వస్తువులను ధరించి ఉండకూడదని తగుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు..

# పాము కాటుకు మహిళా మృతి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** సింహాద్రిపురం మండల కేంద్రంలో పాము కాటుకు మహిళ మృతి చెందిన వైనం మంగళవారం చోటుచేసుకుంది కుమారుడు తెలిపిన మేరకు వివరాలు ఎస్సీ కాలనీ తన నివాసం వద్ద ప్రమీల 57 ఆమె ఇంటి వద్ద మధ్యాహ్నం సమయంలో బట్టలు ఉతుక్కుం టూ సమయంలో పెద్ద నాగుపాము ఆమెకు కాటు వేయడంతో పామని గమనించి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు గమనించారు హుటాహుటిన ఆమె ఇల్లు ప్రభుత్వ ఆసు పత్రికి చేరువలో ఉండడంతో అక్కడికి తరలించారు అక్కడ వైద్యం అందించి మెరు గైన వైద్యం కోసం పులివెందులకు తరలిం చారు దారి మధ్యలోనే వాంతులు చేసుకొని మృతి చెందినట్లు బంధువులు తెలిపారు అయితే పాము కాటు వేసి ఫలానా చోటు వెళ్లినట్టు మృతు రాలు తెలపడంతో చుట్టుపక్క వారు అంత ఇటుకలు తొలగించి ఆ పామును చంపి వేశారు

# పంటలకు పోషకాలను సమతుల్యంగా అందించాలి

## ఏడిఏ నరసింహారెడ్డి



**కమలాపురం మేజర్ న్యూస్** రైతులు తమ పండించే పంటలకు సమతుల్యంగా పోషకాలు అందేలా చూడాలని దాని ద్వారా అధిక దిగుబడి పొంది లాభాలు పొందవచ్చునని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు మంగళవారం పుట్లంపల్లి మరియు మీరాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ డి ఏ,నరసింహారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు చేసే వరి, మరియు మినుము పంటలపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా మేలు జరుగుతుందని ఆయన తెలిపారు అదేవిధంగా ప్రతి రైతు . భూసార పరీక్షల ను చేయించుకోవాలని దాని ప్రాముఖ్యతను వివరించి దానివల కలిగే లాభాలను వివరించాలన్నారు అదేవిధంగా ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు. రైతులు వాడే రసాయనిక ఎరువులలో ముఖ్యంగా సూటి ఎరువుల మీద పూర్తిగా ఆధారపడి సాగు చేయడం వల్ల నేలలో సూక్ష్మ పోషకాల పరిమాణము క్రమంగా క్షీణిస్తున్నాయని తెలియజేసారు. సూక్ష్మ పోషకాల లోప లక్షణాలు పంటపై కనిపించక ముందే దిగుబడిని తగ్గిస్తాయి కావున పంట సరిగా ఎదగడానికి అభివృద్ధి మరియు మంచి ఉత్పత్తి కోసము మొక్కలకు అవసరమైన అన్ని పోషకాలను సమతుల్యంగా అందించాలని వారు తెలిపారు సూక్ష్మ పోషకాలు అయిన జింకు ఇనుము బోరాన్ లోపాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలియజేశారు. జీవన ఎరువుల వాడకము మరియు జీవన నియంత్రక కారకాలైనటువంటి ట్రైకోడెర్మా విరిడి మరియు సుడోమోనస్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందనారు. పచ్చి రొట్ట ఎరువులు వాడడం వలన సూక్ష్మ పోషక లోపం తగ్గుతాయని తెలియచేశారు. వరి నాటునపుడు నారు కొసలు తుంచి నాటాలని సూచించారు.ప్రతి రెండు మీటర్లకు 30 %ఎ% దూరం కాలి బాటలు తీసుకోవాలని తెలియచేసారు. మేలైన రకాలను ఎంపిక చేసుకోవాలని, విత్తన శుద్ధిని తప్పక పాటించాలని తెలియజేశారు. పి యం కిసాన్ కొరకు ఎన్ పి సి ఐ, లింక్ లేని వారు బ్యాంకు కు వెళ్లి ఆధార్ నెంబర్ వారి అకౌంట్ నెంబర్ కు లింక్ చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇందిరా, శివరంజని మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి


## మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మల్లేశ్వరి




**వల్లూరు మేజర్ న్యూస్** గ్రామా ల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మల్లేశ్వరి సూచించారు, మంగళ వారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎం పీపీ మాట్లాడుతూ పారిశుద్ధ్యం త్రాగునీరు సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు, ప్రజల అవసరాలను గుర్తించి అవసరమయ్యే పనులు చేపట్టాలన్నారు, ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాల న్నారు, తల్లికి వందనం ఇటీవలనే విడుదల చేయడం జరిగిందన్నారు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలు రైతులకు సహకారం అందించాలన్నారు, ప్రజా ప్రతి నిధులు తెలిపే సమస్యలను పరిష్కరించా లన్నారు, హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలైన అదనపు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు, వీలైనంత తొందరగా పక్క గృహాల నిర్మాణం లబ్ధిదారులు నిర్మించుకునేలా ప్రజాప్రతినిధులు సహకారం అందించా లన్నారు, పంచాయితి, ఆర్ అండ్ బి, రోడ్లు, విద్య, వైద్యం, వెలుగు, వ్యవసాయం, రవాణా, పశుసంవర్ధక శాఖ, ఉపాధి హామీ, ఐసిడిఎస్, విద్యుత్ తదితర శాఖలపై సమీక్షించారు..

## మైలవరం దక్షిణ కాలువలో పూడికను తొలగించాలి

### ఏపీ రైతు సంఘం డిమాండ్



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల మైలవరం దక్షిణ కాలువలో ఏర్పడిన పూడిక తొలగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మైలవరం దక్షిణ కాలువ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారికి ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం దక్షిణ కాలువ ఎర్రగుంట్ల మండలం కమలాపురం మండలం గ్రామాల్లోని రైతాంగానికి ఎంతో ఉపయోగ పడుతుందని, గతంలో కాలువ ఆధునీకరణ వల్ల రైతులు నీరు పారించుకునే అవకాశం లేకుండా పోయిందని ప్రస్తుతం మైలవరం జలాశయంలో నీరు తక్కువ ఉన్నప్పటికీ గండికోట రిజర్వాయర్ నుండి నేటి విడుదలకు అవకాశం ఉంది. కాబట్టి రైతులకు ఒక పంట గ్యారెంటీ నీరు పారించికునే దానికి అవకాశం ఉంది. కాబట్టి మైలవరం దక్షిణ కాలువ ప్రధాన కాలవతో పాటు పిల్ల కాలువలను కూడా మరమ్మతులు చేసి రైతాంగానికి ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. కాలువ చివరి ఆయకట్టు గ్రామాలైన కోగటం సంబటూరు గ్రామాలు కూడా నీరు పారే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో రైతులు వి ఈశ్వర్ రెడ్డి, డి .రాజశేఖర్ రెడ్డి , దేనేపల్లి చంద్రమోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, చెంద్రా యు డు, గంగయ్య, దయాకర్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ముద్దనూరు రోడ్డులో ఉన్న ఎంపీపీఎస్ మెయిన్ స్కూల్లో ఉన్న విద్యార్థులకు విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు సుబ్బిరెడ్డి విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ పాల్గొని ఆయన చేతుల మీదుగా ఈ విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఇదే పాఠశాలలో సుబ్బిరెడ్డి ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి రిటైర్డ్ అయినారు. అయితే ఈ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సుమారు రూ.8 వేలు విలువ గల నోట్ బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్లు, క్రెయాన్స్ మొదలగు విద్యా సామగ్రిని పాఠశాల పిల్లలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభరెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖధికారులు విఫలం

### విద్యాశాఖ అధికారుల వైఖరిని నిరసిస్తూ పిడియస్‌యు ఆధ్వర్యంలో నిరసన




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** వైయస్సార్ జిల్లా పరిధిలోని కడప నగరం,ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు, కమలాపురం, పులివెందుల ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో కడప,ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓలు రాజగోపాల్ రెడ్డి, మీనాక్షిల విపలమయ్యారని వారి తీరును నిరసిస్తూ మంగళవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు ఈ సందర్భంగా పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. సిబిఎస్ఈ, ప్రైమరీ తదితర పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నాయని, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, యూనిఫామ్, అడ్మిషన్ టెస్టులు విద్యార్థులకు పెడుతూ మోసం చేస్తూ విద్యార్థులు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ డిఈఓ లో రాజగోపాల్ రెడ్డి మీనాక్షిలు విధులు నిర్వహిస్తున్నారా లేదో అర్థం కావడం లేదు అన్నారు. కేవలం రెన్యువల్ పాఠశాలల్లో, ఇటీవల జరిగిన ఎయిడెడ్ పోస్టుల వ్యవహారంలో లక్షలాది రూపాయలు తీసుకుంటున్నారే తప్ప ఏనాడు కూడా అధికారికంగా ఆకస్మికతనిఖీలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఇంతవరకు చేయలేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు మహేష్, శ్రీను, శివ, యశ్వంత్, కార్తీక్ పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలలో బదిలీలు చేపట్టడంతో దువ్వూరు మండలంలోని ఏడు మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ కాగా వారి స్థానాల్లో కొత్త వారు విధులలో చేరినట్లు మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ తెలిపారు. మండల పరిధిలోనిచింతకుంట పంచాయతీ కార్యదర్శిగా ధనేశ్వరబాబు, కాన గూడూరుకు బాలస్వామి, మాచనపల్లెకు భాగ్యలక్ష్మి, కృష్ణంపల్లెకు రమణారెడ్డి, చిన్న సింగనపల్లెకు చంద్రశేఖర్ రెడ్డి, గుడిపాడుకు లక్ష్మయ్య, నేలటూరుకు శ్రీనివాసులు బదిలీపై వచ్చారని తెలిపారు. కార్యదర్శులు అందరూ బాధ్యతలు కూడా చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. ఇంకా దువ్వూరు 1 మరియు దువ్వూరు 2 సచివాలయాలలో ఖాళీగా ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు

## ప్రజల చేతిలో వజ్రాయుధం ఆర్‌టిఐ చట్టం

### ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం-2005 అనేది ప్రజల చేతిలో వజ్రాయుధమను అని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి అన్నారు. మంగళవారం ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కార్యాలయం, 1బి వార్డు సచివాలయంల లో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి, అవినీతి రహిత పాలనను ప్రజలకు అందించుటకు భారత పార్లమెంటు 2005 జూన్ 15వ తేదీన సమాచార చట్టం ను ఆమోదించి, 2005 అక్టోబర్ 12వ తేదీన అమలు చేయబడిందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. సమాచారం కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి నుండే ఒక దరఖాస్తు ద్వారా 30 రోజుల్లో కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పుల్లయ్యతో పాటు సిబ్బంది ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలి

### ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి. భారతి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని మైదుకూరు ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ జి. భారతి సూచించారు.మంగళవారం స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్‌లో మాదకద్రవ్య నిరోధక వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి అధ్యక్షత వహించగా, మైదుకూరు ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ జి. భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ జి. భారతి మాట్లాడుతూ, "గంజా, కోకైన్, హెరాయిన్, టొబాకో వంటి మాదక పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇవి వ్యక్తిగతంగా కాక సమాజానికే పెనుముప్పుగా మారు తున్నాయని. యువత ఇటువంటి మత్తు పదార్థాల నుంచి అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తును చీకటిలో నెట్టకూడదని," పిలుపునిచ్చారు. పట్టణాలకే కాదు, చిన్నచిన్న గ్రామాల వరకు మాదకద్రవ్య వినియోగం విస్తరించడం ఆందోళనకరమని తెలిపారు. ఆర్ఆర్సి కోఆర్డినేటర్ జి.అయ్యవారి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, డాక్టర్ సి. నరసింహారావు, చిన్నరాయుడు, శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు

## పొలంపిలుస్తోంది కార్యక్రమంలో జెడి చంద్రనాయక్



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ మరియు పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ పశు వైద్య అధికారి సుబ్బారాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జె డి ఏ,మాట్లాడుతూ ప్రతి ఒక రైతు కూడా ప్రకృతి వ్యవసాయము వైపు మొగ్గు చూపి ఖర్చు తగ్గించి అన్నదాతలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశమని, వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరిస్తూ లింగాల మండలానికి ఒక వ్యవసాయ డ్రోన్ నీ పంపిణీ చేశామని దాని ద్వారా మందులు పిచికారీ చేసుకుంటే సమయము ఆదా అవుతుంది అలాగే చీడ పీడల నివారణ కూడా బాగా సమర్థవంతంగా పని చేస్తుందని ఆయన తెలిపారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద పప్పు దినుసులు కంది, మినుము, పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం మినికిట్స్ ఉచితంగా అందిస్తుందని అందులో భాగంగా వెలిదండ్ల గ్రామంలో సాగు చేసే రైతులకు జెడిఏ, చంద్రనాయక్ స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ తో కలిసి అందించారు. ఏడిఏ, ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సం, బోరాన్ వంటి వాటిని సబ్సిడీతో అందిస్తామని కావలసిన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రైతులు, రైతుసేవ కేంద్రం సిబ్బంది హుస్సేన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### పెండ్లిమర్రి, మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిజాయితీగా ఎండగడు తోంది.కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఏపీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్,షర్మిల రెడ్డి,ఆధ్వర్యంలో కడప జిల్లా పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా వ్యాఖ్యానించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం, విశాఖ ఉక్కుపై మోడీ మాటిచ్చి ద్రోహం చేశారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో చంద్రబాబు కూటమి విఫలమైందని నిరుద్యోగ యువతకు .ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తొలగించే పరిస్థితి నేడు.. నెలకొందని రాష్ట్రంలో శాంతి భద్రతలు లేని పరిస్థితుల్లో పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ,మాత్రమేననీ, రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి,కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలియజేశారు.

## జీఓ నెంబర్ 5 పై సవరణ చేయాలి

### ప్రమోషన్‌ల తర్వాతే బదిలీలు చేపట్టాలి

### సచివాలయ ఉద్యోగులు నిరసన




**వేంపల్లె మేజర్ న్యూస్:** సొంత మండలాల్లో పని చేయకూడదని ప్రభుత్వం తెచ్చిన జీఓ నెంబర్ 5 ని వెంటనే సవరణ చేయాలని సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎంపిడిఓ, తహసీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు. బదిలీల్లో సొంత మండలాల్లో పని చేసేందుకు అవకాశం, ప్రమోషన్ లు కల్పించాలని కోరారు. అలాగే వివిధ సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందించే ప్రస్తుత ప్రభుత్వం బడుగు ఉద్యోగులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రాధాన్యత వర్గంగా గుర్తించి తమ సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

## హిందూయేతరులకు దేవస్థానం గదులు కేటాయించోద్దు

### గండి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కి వినతిపత్రం




**చక్రాయపేట మేజర్ న్యూస్:** పుణ్య క్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హిందూయేతరులకు గదులు కేటాయించోద్దని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. మంగళవారం గండి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్యని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యమతస్తులకు ఆలయ గదులు ఇవ్వడం వల్ల అపవిత్రం అవుతుందన్నారు. ఈనెల 26న జరిగే వేలం పాట, ఎండోమెంట్ చట్టం ప్రకారం గదులకు వేలం పాట జరగాలని, ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ చంద్రారెడ్డి, సుష్మా, దొంతు సుమన్, ప్రసాద్ రెడ్డి, సోము దశరథ, మునగల చంద్ర, రవి యాదవ్, ముద్ది శివకృష్ణ పాల్గొన్నారు.

## మూడు రోజులుగా కలమల్ల గ్రామంలో నీటి కష్టాలు

### స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారి రామ్మోహన్ రెడ్డి





**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామ పంచాయతీ గత మూడు రోజులుగా నీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలోని ప్రజలు నీటి కోసం నానా ఇబ్బందులు పడ్డారు. మండల పరిధిలో కలమల్ల గ్రామం అతి పెద్ద మేజర్ పంచాయతీ. అయినా గ్రామంలో తాగునీటి కష్టాలు వెంటాడుతుంది. మూడు రోజులుగా త్రాగు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి నీటి సరఫరా చేసే నీటి మోటర్లు గత రెండు నెలలో ఇప్పటికీ నాలుగు సార్లు చెడిపోయినవి. నాలుగు రోజుల వరకు మర మత్తులు చేయకపోవడం వల్ల గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రంగా మారింది. ఈ విషయంపై మండల ఆర్డబ్ల్యూఎస్ అధికారి రామ్మోహన్ రెడ్డిని వివరణ కోరగా కలమల్లలోన నీటి సమస్య ఉండటం వాస్తవమే అన్నారు. అయితే మంగళవారం ఉదయాన్నే ఈ సమస్యను పరిష్కరించి నీటిని సరఫరా చేశామని ఆయన తెలియజేశారు.

## సీపిఐ బి.మఠం మండల కార్యదర్శిగా పెద్దుళ్ళపల్లి ప్రభాకర్




**బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్** మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశం లో పెద్దుళ్ళపల్లి ప్రభాకర్‌ను మండల కార్యదర్శి గా మరియు సోమిరెడ్డిపల్లె నారాయణ,చేజర్ల రవి లను సహాయ కార్యదర్శులుగా కడప జిల్లా సమితి ఎన్నిక చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలంలో భుసమస్యలు మరియు ప్రజాసమస్యలు ఎక్కువగా ఉన్నాయని రెవెన్యూ పరిధిలో ఏళ్ల తరబడి భూకబ్జాలు జరుగుతున్న నేటికీ కబ్జా నుండి భూమిని స్వాధీన పరచుకుని పేదలకు పంచడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి క్యాస్ట్, ఇంకమ్ సర్టిఫికేట్లు కోసం వెళ్ళాలన్న తహశీల్దార్ లేకపోవడంతో ఇంఛార్జి గా ఉన్న మైదుకూరు తహశీల్దార్ సంతకం కోసం రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది మైదుకూరు కి వెళ్ళండి అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా మండలంలో భారత కమ్యునిస్టు పార్టీ పని చేస్తుందని వారు తెలిపారు.ె ంవెన్యూ అధికారులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు.పి.ప్రభాకర్ మండల కార్యదర్శి ఎస్.నారాయణ సహాయ కార్యదర్శి సి.రవి సహాయ కార్యదర్శి డి.శాంత కుమారి మహిళ నాయకురాలు మరో తొమ్మిది మంది మండల సమితి సభ్యులు ఎన్నుకున్నారు.

## మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల నివారణ పై యువత అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు, ఎక్సైజ్ సబ్‌ఇన్స్పెక్టర్ గోపిక్రిష్ణ లు సూచించారు. మంగళవారం స్థానిక గవర్నమెంటు కాలేజ్ లో మాదకద్రవ్య నిరోధక వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ త్రివిక్రమ్ రెడ్డి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజా, కోకైన్, హెరాయిన్, టొబాకో వంటి మాదక పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇవి వ్యక్తిగతంగా కాక సమాజానికే పెనుముప్పుగా మారుతున్నాయని. యువత ఇటువంటి మత్తు పదార్థాల నుంచి అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## చెరువు మట్టిని తవ్వడం ఆపండి

### ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు డిమాండ్



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కడప నియోజక వర్గంలో ఉన్న తిరుమలేశుని తొలి గడప అయిన దేవుని కడప చెరువు మట్టిని అన్యాయంగా, అక్రమంగా తరలిస్తున మట్టినీ కూటమి నేతల ఆపాలని మామిళ్ళ బాబు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. చాలా రోజులు నుండి దేవునికడప చెరువు మట్టిని విపరీతంగా ట్రాక్టర్‌ల ద్వారా టిప్పర్ ల ద్వారా తరలించడం జరుగుతుంది. ఈ టిప్పర్‌ల వలన విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది అని మామిళ్ళ బాబు అన్నారు. పర్మిషన్ ఇచ్చిన దాని కన్నా ఎక్కువ మోతాదులో తరలిస్తూ ధనార్జనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కూటమి నేతల తీరు సిగ్గుచెటు అని అన్నారు .ఏ ఒక్క విద్యార్థి కైన ,ప్రమాదం , జరిగితే దానికి కారణం కూటమి నేతలు మరియు దానికి సంబంధించిన అధికారులే కారణం అన్నారు.24 గంటలు టిప్పర్‌లు తిరుతుతూ ఉండటం వలన దుమ్ము, ధూళి ఎక్కువగా రావడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు .అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా స్పందన లేదు అంటే మీరు మామూళ్ల మత్తులో, ఉన్నట్లగే అని మాట్లాడారు .ఇప్పటికైన టీడీపీ ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలని గానీ ప్రజలకు ఇబ్బందులకు గురి చేయడం మరి దారుణం అని మాట్లాడారు.వెంటనే చెరువు మట్టి నీ ఆపకుండా ఉంటే దీక్షలకు దిగుతాము అని కాంగ్రెస్ పార్టీ తరుపున హెచ్చరిస్తునం. ఈ కార్యక్రమంలో రాష్ట ఆర్టీఐ ఛైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, హ్యూమన్ రైట్స్ మాజీ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ఆర్టీఐ జిల్లా ఛైర్మన్ నర్సింహులు, సెల్ అధ్యక్షులు కులయప్ప, ఎన్ఎస్‌య ఐ జిల్లా నగర నాయకులు ఫరూక్, ఇమామ్, ప్రసన్న తదిరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిలో కనిపించని మానవత్వ విలువలు

## అధికారంలో ఉన్నప్పుడు అందరి హక్కులను కాల రాసింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే

## జగన్మోహన్ రెడ్డి వైఖరిపై మండిపడ్డ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్** వివిధ అంశాలలో కుటుంబ సభ్యులపైనే విమర్శలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మానవత్వ విలువలు ఉన్నాయనుకోవడం పొరపాటని, అధికారంలో ఉన్నప్పుడు నియంతృత్వ పోగడలతో అందరి హక్కులను కాల రాసింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని ఇటీవల చోటు చేసుకున్నటువంటి సంఘటనలపై జగన్మోహన్ రెడ్డి వైఖరిని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. మంగళవారం తన స్వగృహం నందు ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొగాకు రైతుల పరామర్శ మరియు వైకాపా కార్యకర్త ఆత్మహత్య ఘటనల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరించినటువంటి వైఖరి సరికాదని పేర్కొంటూ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ, పోలీసులపై తిరుగుబాటు చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురాలోచనతో రాక్షస క్రీడకు జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని, తన పర్యటన సందర్భంగా తన కారు కింద చనిపోయి మరణించినటువంటి కార్యకర్తకు నేటికీ భరోసా కల్పించే కార్యక్రమం చేయలేదని, తాను అధికారంలో ఉన్నప్పుడు ఎవరి పర్యటనలను అడ్డుకోలేదంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సిగ్గుండాలని చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గ పర్యటన, చంద్రబాబు అరెస్టు సందర్భంగా పవన్ కళ్యాణ్ ని హైదరాబాదు నుండి విజయవాడ చేరకుండా అనేక అడ్డంకులను, లోకేష్ పాదయాత్ర సందర్భంగా కనీసం ప్రసంగించే అవకాశం కూడా అడ్డుకున్నది ఆనాటి ప్రభుత్వ యంత్రాంగమేనని, పల్నాడు పర్యటనలో ముగ్గురు చనిపోతే వారిని పరామర్శించిన పాపాన పోలేదని, మానవత్వ విలువలు లేకపోవడం వలన తన తల్లిని కోర్టుకు లాగడం, చెల్లిపై దుష్ప్రచారం చేయడం మరియు తన చిన్నాన్న కూతురికి నేటికీ న్యాయం జరగకుండా అడ్డుపడుతున్నాడని, 2019-24 మధ్యకాలంలో ఎవరైనా తెలుగుదేశం నాయకులు తమ విధానాలను ప్రశ్నిస్తే కార్యాలయాలకు వెళ్లి దాడి చేసి విధ్వంసం సృష్టించారని, ఇలాంటి వైఖరి ఉన్న మనిషి రాజకీయాల్లో ఉండకూడదని అలాంటి వారిని రాజకీయాలనుండి పూర్తిగా దూరం చేయాలని, రాష్ట్రంలో విచ్ఛిన్నకర పరిస్థితులను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఆలోచనలను, కుట్రలను ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించండి

## మంత్రులను కోరిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కోరారు. మంగళ వారం రాష్ట్ర రాజధాని అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన పలువురు మంత్రులను అభివృద్ధికి నిధులు మంజూరు కోసం కలిశారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డిని కలిసి త్వరలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన రోడ్ల విస్తరణ, నిధుల మంజూరు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్ తో సమావేశమై ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేయవలసిన సబ్ స్టేషన్లు, నిధుల మంజూరు తదితర అంశాలపై మంత్రితో చర్చించారు.

**గత ప్రభుత్వ అక్రమాలపై ఫిర్యాదు**

రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో సమావేశమై గత వైసీపీ ప్రభుత్వంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణ, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన అవినీతి ఆక్ర మణలు అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, వెంటనే తగుచర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

# ఎంపీపీ శేఖర్ యాదవ్ భూ వివాదంలో పోలీసులు నిగ్గు తేల్చాలి

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎంపీపీ శేఖర్ యాదవ్ భూ వివాదంలో పోలీసులు వేగంగా నిజానిజాలు నిగ్గు తేల్చాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారిందని విమర్శించారు. గతంలో అక్కడి సర్పంచి తమ పార్టీలో వుండి అవినీతికి పాల్పడితే పార్టీకి చెడ్డపేరు రాకూడదనే దూరం పెట్టుమని, అతను పార్టీ మారినా పంతా మార్చ లేదని వివరించారు. కొత్తపల్లి పంచాయతీ లోని ఖాదరబాదులో 1982 సంవత్సరంలో ఉప్పరపల్లి కు చెందిన వీరారెడ్డి 35 ప్లాట్లతో ఒక వెంచర్ వేశారని, ఈ భూమిలో ఎంపీపీ శేఖర్ యాదవ్ 489-2 సర్వే నంబర్ లో 1.2 కోట్ల విలువైన 10 సెంట్లు స్థలాన్ని 70 లక్షలకు అతని భూమి ని రాయించి, 50 లక్షలు నగదు ఇచ్చి పలువురి చేతులు మారుతూ చివరగా గజ్జల భారతీదేవి నుండి కొనుగోలు చేశారని, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి అత్యంత ముఖ్య అనుచరులు దారా భాస్కర్ రెడ్డి, బద్వేలి శ్రీనివాసులరెడ్డి శేఖర్ యాదవ్‌కు ఈ భూమి గురించి తెలిపి ధారా భాస్కర్ రెడ్డి బావమరిది కేశవరెడ్డి ద్వారా కొనుగోలు చేయించారని గుర్తు చేశారు. ఎంపీపీ ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన టిడిపి నాయకులు సరైన పత్రాలు తీసుకురాలేక కేవలం సెటిల్మెంట్ కు మాత్రమే పిలుస్తున్నారన్నారు. ఒక ఎంపీపీ కి చెందిన స్థలానికి భద్రత లేకపోతే సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారని విమర్శించారు. దీనిపై స్టాంపు మరియు రిజిస్ట్రేషన్ ఐజి కి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజామొద్దీన్, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, ఎంపీటీసీ ఓబయ్య, గోపవరం ఉపసర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి, నాయకులు అబ్దుల్, బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏకోపల్లెలో స్మశానానికి హద్దులు చూపించండి

## తహశీల్దారుకు గ్రామస్థులు వినతి పత్రం



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామంలో స్మశానానికి హద్దులు చూపించాలని ఆ గ్రామస్తులు పంగా సుబ్బరాయుడు, పంగా సుబ్బరాయుడు( మాజీ సర్పంచ్ కుమారుడు) గొర్ల చిన్న అంకయ్య, మునయ్య మంగళ వారం తహసిల్దార్ సంజీవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఏకోపల్లె గ్రామంలో స్మశానం సర్వేనెంబర్ 23/1ఏ 26 సెంట్లు ఉండేదని, జాతీయ రహదారి విస్తరణ లో రహదారికి ప్రభుత్వం తీసుకున్నదని, దానికి ఎటువంటి డబ్బులు చెల్లించలేదని వారు వినతిపత్రంలో తెలిపారు. సర్వేనెంబర్ 127 /1లొ 10 సెంట్లు స్థలం ఉందని తెలిపారు. ఈ స్థల విషయమై ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మశానాలను నిర్మించాలని అందులో భాగంగా ఎకోపల్లె గ్రామ స్మశానని ఎంచు కున్నారన్నారు. రెవెన్యూ అధికారులు స్మశాన స్థలానికి హద్దులు చూపించాలని గ్రామస్తులు కోరారు. తహసిల్దార్ సంజీవరెడ్డి స్పందిస్తూ వీఆర్వో, సర్వేలను పంపి స్మశానాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# జిఓఎంఎస్ 6ను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**పులివెందుల మేజర్ న్యూస్** జిఓఎంఎస్ నే 6 లో సొంత మండలంలో పని చేయకూడదు అనే నిభందనను తొలగించడం జరిగింది. తదనుగుణంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి సొంత మున్సిపాలిటీలోని ఒక సచివాలయం నుండి మరొక సచివా లయం కు బదిలీ అవుటకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జి ఓ ఎమ్ ఎస్ నెంబర్ .6 ను విడుదల చేసింది. ఈ విషయం లో తాను స్థానికంగా అందుబాటులో లేకున్నా సచివాలయ సిబ్బంది ఇచ్చిన వినతి పత్రం లోని అంశాలను తన సతీమణి భూమిరెడ్డి ఉమాదేవితో తెలుసుకొని గ్రామ వార్డు సచివాలయ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తో మాట్లాడి సచివాలయ సిబ్బందికి ఎదురయ్యే సమస్యలు గురించి వారికి వివరించి జి ఓ సవరణలో తన వంతు కృషి చేసినందులకు గాను సచివాలయం సిబ్బంది ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. సచివాలయం సిబ్బంది ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నోషనల్ ఇంక్రిమెంట్‌లు, పదోన్నతులు గురించి మంత్రి తో చర్చిండం జరిగింది.

# అచ్చవెల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

## అన్నదాతలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ద్యేయం జెడి చంద్రానాయక్



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల మండలం అచ్చవెల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జెడిఏ చంద్రా నాయక్ పాల్గొని రైతులకు సూచనలు సలహాలు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా చంద్రా నాయక్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చి రైతులను తీర్చి దిద్దడమే ప్రభుత్వ ద్యేయం అన్నారు. ఇందులో భాగంగానే వారం లో రెండు రోజులు చొప్పున ప్రతి మంగళవారం మరియు బుధవారం ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామం చొప్పున సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించి,ప్రతి రైతు ప్రతి పథకం లబ్ది పొందేలా అవగాహన కల్పించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం అన్నారు. అలాగే ప్రతి రైతు పురుగు మందులు,ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెళకువలు రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ అనుమతి పొందిన డీలర్లు దగ్గర మాత్రమే విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి నగదు బిల్లు పొంది భద్రపరచుకోవాలి అన్నారు. గ్రామాల్లోకి అనామక వ్యక్తులు వచ్చి ఏవైనా అమ్ముతుంటే తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సూక్ష్మ పోషకాల ప్రాధాన్యత గురించి రైతులకు వివరించి వాడే విధానం లో మెళకువలు తెలిపారు. అనంతరం వేరుశనగ కు ప్రత్యామ్నాయంగా కంది పంట సాగు చేయాలనీ తెలిపారు. కంది పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఉచితంగా కందులు మినికిట్స్ అందిచనున్నట్లు తెలిపారు. గ్రామంలో కంది పంట సాగు చేసే రైతులకు కందుల మినికిట్స్ పంపిణి చేశారు. ఏడిఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మినికిట్స్ తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేయాలి అని తెలిపారు. వ్యవసాయ అధికారి చెన్నా రెడ్డి పత్తి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమం లొ రైతులు, రైతుసేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

# పులివెందుల రైతులపై దృష్టి పెట్టండి

## ధ్రువ కుమార్ రెడ్డి

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని రైతుల అభివృద్ధికి ఉద్దేశించిన రాష్ట్రీయ కృషి వికాస్ యోజన మరియు కృషోన్నతి యోజనలను పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలు చేయాలని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. . ఈ రెండు కేంద్ర ప్రాయోజిత పథకాలు రైతుల సంక్షేమం కోసం రూపొందించబడ్డవి. వీటి క్రింద సాంకేతికత, మార్కెటింగ్, నిల్వ గోదాములు, వ్యవసాయ యంత్రాల ప్రోత్సాహం వంటి కీలక అంశాలపై ప్రభుత్వ దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గ %శీ% వేంపల్లి మండలం లోని వేంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ మునుపటి (2019-2024) వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టాలు తలెత్తేయని. రైతుల నష్టాన్ని తగ్గించడానికి మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. పులివెందుల నియోజకవర్గంలో అసలు ఈ పథకాల అమలు జరిగిందా? ఎవరికి ఎలాంటి లబ్ధి అందిందో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని, 21 జూన్ న రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.119, కోట్లు విడుదల చేసిందని పులివెందుల నియోజకవర్గానికి ఎంత వచ్చిందని ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర పథకాల ప్రయోజనాలు ప్రజల వద్దకు చేర్చే బాధ్యత



రాష్ట్ర ప్రభుత్వానిదే. రైతులకు అండగా ఉండే ప్రభుత్వమే నిజమైన ప్రజాప్రభుత్వం అవుతుంది. రైతులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారి జీవితాల్లో వాస్తవిక మార్పు తీసుకొచ్చే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి, చక్రాయపేట మండల అధ్యక్షులు రామకృష్ణ, రామాంజనేయులురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కిస్సాన్ సెల్ నాయకులు బద్రీనాథ్, జిల్లా నాయకులు వేమా రాజా,వేంపల్లి నాయకులు తిరుమలశెట్టి వేమయ్య, రాఘవయ్య,బిసి సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టివి నాటి తరానికి కల, నేటి తరానికి వినోద సాధనం

## నేడు కలర్ టీవీ డే

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జూన్ 25న కలర్ టీవీ దినోత్సవం జరుపుకుంటారు. 1951 జూన్ 25న, సిబిఎస్ మొదటి కలర్ టీవీ ప్రదర్శన, ప్రీమియర్ ని ప్రసారం చేసింది, ఇది వినోద రంగంలో ఒక మైలురాయి. జూన్ 25న కలర్ టీవీ దినోత్సవం జరుపుకుంటారు. ఇప్పుడంటే పలుచటి స్మార్ట్ టీవీలు, ట్యాబ్లు వచ్చేశాయ్. కానీ 1980లలో టీవీ అంటే లగ్జరీ! అప్పుడు బ్లాక్ అండ్ వైట్ టీవీలే దిక్కు. నో కలర్ టీవీ! సరిగ్గా 40 ఏళ్ల క్రితం..అంటే 1982 ఏప్రిల్ 25న రంగుల టీవీ ఇండియాకు వచ్చేసింది. ఇందుకోసం పెద్ద తతంగమే నడిచింది. ఫారిన్ నుంచి కలర్ టీవీల దిగుమతులకు ఒప్పుకోవాలా.. వద్దా ? అనే విషయమై పార్లమెంటులో, ప్రభుత్వంలో గంటల కొద్దీ చర్చలు నడిచాయి. అయితే అదే ఏడాది అక్టోబరులో ఏషియన్ గేమ్స్ ఉండటంతో అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం రాత్రికి రాత్రే పర్మిషన్లు ఇచ్చింది. కేవలం మూడే కంపెనీల నుంచి దిగుమతి చేసుకోవాలని షరతు పెట్టింది. కలర్ టీవీలు వద్దంటూ పార్లమెంటులో అపోజిషన్ పార్టీలు నిర తెలిపాయి.

**కలర్ టీవీ దినోత్సవం గురించి మరిన్ని వివరాలు:**

**ప్రారంభం:**


1951 జూన్ 25న సిబిఎస్ మొదటి కలర్ టీవీ ప్రదర్శనను ప్రసారం చేసింది.

**భారతదేశంలో కలర్ టీవీ:**

1982 లో భారతదేశంలో కలర్ టీవీ ప్రసారాలు ప్రారంభమయ్యాయి, ఇది వినోద పరిశ్రమలో ఒక కొత్త శకానికి నాంది పలికింది.

**ముఖ్యత్వం:**

కలర్ టీవీ రాకతో, టీవీ ప్రసారాలు మరింత ఆకర్షణీయంగా మరియు ఆసక్తికరంగా మారాయి, ప్రేక్షకులను మరింతగా ఆకర్షించాయి.



**సాంకేతికత:**

కలర్ టీవీలో, ప్రతి పిక్సెల్ ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగుల కలయికతో ఏర్పడుతుంది, దీని ద్వారా వివిధ రంగులను సృష్టించవచ్చు.

**చరిత్ర:**

కలర్ టీవీకి ముందు, టెలివిజన్ ప్రసారాలు నలుపు, తెలుపు మరియు బూడిద రంగు లలో మాత్రమే ఉండేవి.

# నియమ నిబంధనలు పాటిస్తూ తమకు గదులు కేటాయించాలి


## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాయలసీమ డివిజన్ ఇంచార్జ్ కమల్ భాష

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ బస్టాండులోని గదుల విషయంగా ఉన్నతాధికారులు పేద బడుగు బలహీన వర్గాలకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నామని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాయలసీమ డివిజన్ ఇంచార్జ్ కమాల్‌బాష కోరారు. మంగళవారం ఈ సందర్భంగా కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండులోని గదుల విషయంగా టెండరు వేసినవారికి నియమ నిబంధనలు పాటిస్తూ గదులను కేటాయించాల్సి ఉందన్నారు. అయితే కడప ఆర్టీసీ రీజినల్‌మేనేజర్ గోపాల్‌రెడ్డి తీరుతో పలువురు టెండరుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. స్రవంతి అనే దళిత యువతికి షాపు కేటాయించకుండా, సాక్షాత్తు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ఆదేశాలు బేఖాతరు చేసేలా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. అలాగే జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లో సైతం ఇలాంటి వ్యవహారాలు కొనసాగుతున్నాయన్నారు. చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న వారి పట్ల రీజినల్‌మేనేజర్ ఇలా వ్యవహరించడం ఏమాత్రం సరికాదన్నారు. అలాగే లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్న షాపుల నిర్వాహకులకు సరైన సదుపాయాలు కల్పించకపోవడం మరింత దారుణమన్నారు. ఇప్పటికైనా కిందిస్థాయిలో కల్పించుకుని న్యాయపరంగా దక్కాల్సిన రూములను ఆయా టెండరు దారులకు దక్కేలా ఆర్టీసీ



ఉన్నతాధికారులు చర్యలుచేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి. స్రవంతి, ఎస్.కదిరున్, భాగ్యమ్మ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీ మహబూబ్ నగర్ కాలనీ వాస్తవ్యులు షేక్ రంతు బాష (ప్రిన్సిపాల్), షేక్ గౌసియాల ద్వితీయ పుత్రుడు డా.. షేక్ ఖాజా ఇనాయతుల్లా వివాహ రిసెప్షన్ వేడుకలకు ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి మరియు మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున్ రెడ్డి లు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వీరితోపాటు వైస్ ఎంపీపీ సీఎం భాష, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి , జిల్లా ప్రచారం విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష,పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్, ఎంపీటీసీ మహబూబ్ పీర, నరసింహారెడ్డి, చాపాటీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## ఏపీ దళిత వేదిక సిద్ధవటం మండలం అధ్యక్షులు బత్తల శివకుమార్




**కడప ఎడ్యుకేషన్. మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం కడప పల్లె గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 18/2 విస్తీర్ణం ఎందు 1.51 సెంట్లు ఉన్న పొలం నందు పాత్ర ఉండినప్పటికీ ఆ రోడ్డును అగ్రవర్ణాల వారు ఆక్రమణ చేసుకొని భూమి నుండి రస్తా కావాలని మాపై దౌర్జన్యం చేస్తూ మండల అధికారులతో మాపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ దళిత వేదిక సిద్ధపట్ట మండలం అధ్యక్షులు బత్తుల శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపయపల్లె గ్రామపంచాయతీ నివాసి బత్తల పాలకొండ సుబ్బరాయుడు అతని డాక్యుమెంట్లు తీసుకుని మండల కార్యాలయానికి వెళ్ళగా తాసిల్దార్ నామీద కోపద్రికుడై తక్కువ కులం వాడివని దుర్భాషలాడారు. ఈ విషయంపై కడప ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించినట్లుగా తెలిపారు. ఈ విషయంపై మంగళ వాండ్ల పల్లెకు చెందిన అగ్రవర్ణాల వారైనా వనమాల చంద్రశేఖర్, అతని కుమారుడు వనమాల శరత్, సోము, పాలకొండయ్య లు దళితులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆక్రమణకు పాల్పడుతున్న వీరుపై తక్షణమే చర్యలు తీసుకొని తమకు న్యాయం జరగాలని అధికారులను కోరారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



**పులివెందుల మేజర్‌న్యూస్:** జనసంఘ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మంగళవారం ఎర్రబల్లి హరిజన వాడ గ్రామంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు మాట్లాడుతు జమ్మూ కాశ్మీర్ భారతలో ఒక భాగమని ఆనాడే పోరాడిన వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అని తెలియజేశాడు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సంస్కటి నచ్చక ఆయన బయటకు వచ్చాడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన ఆశలను సాధించడానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నాడు ఆర్టికల్స్ త్రీ రద్దుచేసి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఒక గొప్ప వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ వారి జయంతి సందర్భంగా ఎర్రబల్లి దళిత వాడలో పిల్లలకు పెద్దలకు స్వీట్లు పంచడం జరిగినది చెట్లు నాటడం ఎన్నో సేవా కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కిసాన్ మోర్చా ఉపేంద్ర రెడ్డి అనిల్ కుమార్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన బిసి విభాగం జిల్లా అధ్యక్షులు



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు రాచగొల్ల రమేష్ యాదవ్ తో కలిసి మాజీ ముఖ్యమంత్రి మరియు వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారిని వైస్సార్సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు నేట్లపల్లి శివరామ్ కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఆయన దృష్టికి తీసుక పోవడం జరిగింద న్నారు. ముఖ్యంగా జిల్లా బీసీ విభాగం చేపట్టిన కార్యక్రామలు, వివరించారు. అలాగే భవిష్యత్ లో రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జిల్లా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జిల్లా బీసీ విభాగాం ఎలా పనిచేయాలనే విధి విధానాల గురించి వివరించారు. వైస్సార్ కడప జిల్లా బీసీ విభాగం బీసీల గొంతుకై ప్రశ్నిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ వరుసలో ఉండే విదంగా కృషి చేస్తానని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మీలాంటి నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మోస పూరిత హామీల పైన ప్రజల పక్షాన పోరాడాలని రానున్న రోజులు మనవే నని అందరికి ఖచ్చితంగా మంచి జరుగుతుందని జగనన్న అన్నారని తెలిపారు.

## వెలిదండ్ల, పార్నంపల్లి, మధ్యలో హెచ్పీ గ్యాస్ లారీ-కారు ఢీ




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని వెలిదండ్ల, మరియు పార్నపల్లి మధ్యలో మంగళవారం ఉదయం 11:30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హెచ్పీ గ్యాస్ లారీ, మహేంద్ర కారు ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో కారు ఓనర్ ధనుంజయ నాయుడు, డ్రైవర్ రామప్పకు స్వల్పంగా గాయాలయ్యాయి.ధనుంజయ నాయుడు అనంతపురం జిల్లా నార్పల లో నివాసం ఉంటున్నట్టు గుర్తించారు. ఈ ఘటన జరిగిన వెంటనే స్థానికులు 108 ఎంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, గాయపడిన ఇద్దరిని వెంటనే పులివెందుల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# నేడు బద్రిపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### ఎంఏవో దేవి పద్మాలత




**చాపాడు మేజర్ న్యూస్ :** నేడు బద్రిపల్లె మరియు నేరవాడ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి దేవి పద్మాలత తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అల్లాడుపల్లి మరియు శ్రీరాములు పేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సమాధర్భంగా ఏ వో మాట్లాడుతూ రైతులందరూ జీలుగలు మరియు జనుము విత్తనాలు అడుగుతున్నారని పై స్థాయి అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఒక వారంలో కొంతమేరకు సీడ్ రావడం జరుగుతుందని తెలిపారు. పీఎం కిసాన్ జమ అవుటకు బ్యాంకు లింకేజ్ లేనివారు తిరిగి చేసుకోమని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవ సాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు..

## ఎస్వీ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రధానం

### అధ్యాపకురాలు దీపకు అభినందనలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్లో జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకు రాలుగా పనిచేస్తున్న బి.దీపకు తిరుపతి శ్రీ వెం కటేశ్వర యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది ఏ వాల్యుయేషన్ ఇన్ రాయలసీమ రీజి యన్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనా త్మక సిద్ధాంత గ్రంధానికి దీపకు డాక్టరేట్లను ప్రధానం చేసినట్లు ఎస్వీ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి. రాజమాణిక్యం తెలిపారు వైయస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల కు చెందిన దీప ఎస్‌జిటి, పిజిటి ప్రిన్సిపల్‌గా వివిధ ఉపాధ్యాయ వృత్తులు నిర్వహిం చారు ఏపీ మోడల్ స్కూల్ అధ్యాపక బృందం డాక్టరేట్ పొందిన దీపను అభినందించారు.

# లింగాలలో వైద్యాధికారిగా డాక్టర్,ప్రసన్న కుమార్, డాక్టర్ గౌతమి, నియామకం




లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో 104 వాహనం ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ డి. ప్రసన్న కుమార్ లింగాల మండల వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే డాక్టర్ గౌతమి,మరో వైద్యాధికారిణిగా నియమితులయ్యారు. డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ లింగాల మండలంలోని ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉండేం దుకు మా శ్రేయ శక్తుల శ్రమించి పని చేస్తామని లింగాల మండలంలోని అన్ని గ్రామాలలో వైద్యం అందేలా చూస్తామని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా సేవలందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని కొత్తగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారులు తెలిపారు. కొత్తగా నియమితులైన డాక్టర్ ప్రసన్న కుమార్ మంగళవారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఎగువపల్లి గ్రామంలో 104 వాహనం ద్వారా వైద్య సేవలు అందించారు.

## మృతురాలి కుటుంబానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని కోనేటిపల్లి గ్రామానికి చెందిన గంప సంటెమ్మ 80 సం. మంగళవారం అనారోగ్యం కారణంగా మృతి చెందింది వెం టనే సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయ కుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులతో చర వాణిలో మాట్లాడారు ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు అనంతరం దహన సంస్కారాల కోసం పాలకొండు రాజశేఖర్ రెడ్డి 5000 రూపాయలను టిడిపి నాయకుడు జెసిబి సుబ్బారెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అంద జేశారు ఈ కార్యక్రమంలో పరశురాముడు, మల్లెం కొండయ్య, పెంచ లయ్య, ఆంజనేయులు, నాగరాజు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కాబ్ ఎండిని కలిసిన కడప డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి మంగళవారం ఆప్కాబ్ ఎండి శ్రీనాథరెడ్డిని విజయ వాడలోనీ ఆయన కార్యాలయంలో కలిశారు అనంతరం కార్యాల యానికి విచ్చేసిన మంచూరు సూర్యనారాయణ రెడ్డికి శాలువా కప్పి పూలబొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు అనంతరం బ్యాంకు కార్యకలా పాలపై పలు విషయాలపై చర్చించడం జరిగిందనీ తెలిపారు డిసిసిబి చైర్మన్ తో పాటు రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు

### ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులను కలిసిన కడప డిసిసిబి చైర్మన్ మంచూరు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులను మంగళవారం విజయవాడలోని తన కార్యాలయంలో కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసుల రెడ్డి ఇరువురు మర్యాదపూర్వకంగా ఆయ నను కలిసి శాలువా కప్పి పూలు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజే శారు అనంతరం మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆప్కాబ్ చైర్మన్ తో బ్యాంక్ కార్యకలాపాలపై పలు విషయాలపై చర్చించారు.

## పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై కొండారెడ్డి



పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ వి కొండారెడ్డి మరియు సిబ్బంది మంగళవారం టేకురుపేట గ్రా మంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి, సైబర్ నేరాలు, దొంగ తనాలు తదితర చట్టాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిం చారు. టేకురుపేట గ్రామం కూడలిలో సి.సి. కెమెరాలు ఏర్పాటు కు గ్రామప్రజలు సహకరించవ లసినదిగా కోరారు. ప్రతి ఇంటికి యాంటీ టెఫ్ట అలారం లాక్ ను అమెజాన్ నుండి కొనుగోలు చేసి వినియోగించుకోవలసినదిగా గ్రామ ప్రజలను కోరారు.